**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 1.7.2019.

# ప్రచురణార్థం

**విషయం** : ప్రత్యేక హోదా, అమ్మఒడి, మధ్యాహ్న భోజన పథకం, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు తదితర అంశాలపై సిపిఎం ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. దీనికి సంబంధించిన వివరాలూ... నోట్ కింద జతచేశాము..

రాష్ట్రంలో గత ఐదేళ్లలో ప్రత్యేక హోదా ఆందోళనలు జరిగిన సమయంలో పెట్టిన కేసులతోపాటు, వివిధ ప్రజా సమస్యలపై జరిగిన ఉద్యమాల సందర్భంగా వందలాది మందిపై పెట్టిన కేసులనూ ఎత్తేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని కోరింది. సోమవారం సిపిఎం ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ బృందంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఏ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు ఉన్నారు. మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగానూ, పిల్లలు ఇష్టపడి తినే విధంగా ఉండేందుకు మధ్యాహ్న భోజన కార్మికులతోనే వండించాలని, అక్షయపాత్ర సంస్థకు ఇవ్వాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేసింది. అదే విధంగా అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మాత్రమే వర్తింపజేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు తగిన నిధులు కేటాయించాలని కోరింది. ఎలక్ట్రిసిటీ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు కార్మికులను, ఉద్యోగులను తొలగించకుండా రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో 45 లక్షలమందికిపైగా అసంఘటిత రంగ కార్మికులకు వేతన సవరణ చేసేందుకు వీలుగా వేతన సవరణ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని బృందం కోరింది.

## సిఎం స్పందన

సిపిఎం వినతిని స్వీకరించిన అనంతరం సిఎం జగన్మోహన్‌రెడ్డి స్పందిస్తూ హోదా కేసులతో పాటు, ఉద్యమాల సందర్భంగా పెట్టిన కేసులనూ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతినిధి బృందానికి హామీనిచ్చారు. మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించిన లోటుపాట్లపై పూర్తి సమాచారంతో కూడిన నివేదికను అందించాలని ప్రతినిధి వర్గాన్ని సిఎం కోరారు. అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు ఎటువంటి నష్టం లేకుండా అమలు చేస్తామని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అలాగే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై చర్చించి తగు సూచనలు చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం వేయాలని క్యాబినెట్ తీర్మానించిందని, ఈ విషయమై వెంటనే జిఓ విడుదల చేస్తామని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు వేతన సలహా సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

సిఎంకు సమర్పించిన వినతిపత్రాన్ని కింద జతచేశాము...

**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 1.7.2019.

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఆర్యా!

**విషయం : రాష్ట్రంలో ప్రత్యేక హెూదా కేసులతోపాటు వివిధ ఉద్యమాల సందర్భంగా పెట్టిన కేసులను కూడా ఉపసంహరించాలని కోరుతూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా కేసులతోపాటు వివిధ ఉద్యమాల సందర్భంగా పెట్టిన అక్రమ కేసులను కూడా ఉపసంహరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రత్యేక హోదా ఉద్యమకారులపై బనాయించిన పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని, బాక్సైట్ తవ్వకాలపై గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 97ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. గత ప్రభుత్వం ప్రత్యేక హోదా డిమాండ్‌ను నీరుగార్చడమేగాక హోదా కోసం ఉద్యమించిన వారిపై అక్రమ కేసులు బనాయించింది. ఈ కేసులను ఎత్తివేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించడం సముచితం, సమర్థనీయం. ఈ సందర్భంలోనేగాక గత ప్రభుత్వం వివిధ తరగతుల ప్రజానీకం తమతమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఆందోళలపైన కూడా కేసులు పెట్టింది. శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించినా అక్రమ కేసులను బనాయించింది. మున్సిపల్ వర్కర్లు, విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు, పంచాయతీ వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వాసితులు, మద్యనిషేధ ఆందోళనలు ఇలా సంఘాల నేతలపై చాలా కేసులు బనాయించింది. బలవంతపు భూసేకరణలు వలదని కోరుతున్న రైతుల గోడు వినడానికి వ్యక్తులుగా వెళుతున్నవారి పైనా కేసులు పెట్టారు.

గత ప్రభుత్వం నిష్కారణంగా బనాయించిన అక్రమ కేసులన్నింటినీ సమీక్షించాలని కోరుతున్నాము. అక్రమ కేసులను ఉపసంహరించాలని, ప్రజా సమస్యలపై పని చేసే రాజకీయ పార్టీల కార్యకర్తలపై బనాయించిన రౌడీ షీట్లను ఎత్తివేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

| **(పెనుమల్లి మధు)** | **(ఎం.ఏ.గఫూర్)** | **(వై.వెంకటేశ్వరరావు)** |
|---|---|---|
| రాష్ట్ర కార్యదర్శి | రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు |